క్లుప్తంగా

బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్‌ను శనివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. జూన్ 2నుంచి 6వతేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి సల్వాది మోహన్ బాబు, సర్పంచ్ నర్సింహ, వెంకట్‌రెడ్డి, శంకర్, రాములు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ పరిసరాల్లో డ్రెయినేజీ లీకేజీ



క్యూలైన్ల పక్కన ఉన్న డ్రెయినేజీలో నుంచి వస్తున్న మురుగునీరు

యాదగిరిగుట్ట : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయ పరిసరాల్లో మరో సారి డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ఆలయ తూర్పురాజగోపురం ముందు భాగంలో ఉన్న డ్రెయినేజీ నిండిపోవడంతో మురుగునీరు ఆలయ పరిసరాల్లో పారుతూ కనిపించింది. దీంతో క్యూలైన్‌లో నుంచి వెళ్లే భక్తులు దుర్వాసనతో ఇబ్బందులు పడ్డారు. డ్రెయినేజీని శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని భక్తులు ఆలయాధికారులను కోరుతున్నారు.

ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్‌పామ్ సాగు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏఓ శిల్ప

ఆత్మకూరు(ఎం) : రైతులు ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్‌పామ్‌ను సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి ఎస్.శిల్ప అన్నారు. శనివారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆయిల్ పామ్ సాగుపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆయిల్ పామ్ మొక్క ఖరీదు రూ.198లు ఉండగా ప్రభుత్వం రూ.178లు భరిస్తూ రైతుకు రూ.20లకే అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, హార్టికల్చర్ అధికారి నసీమా, ఫీల్డ్ ఆఫీసర్ జోష్న, ఏఈఓ మనీషా, క్రాంతి, కావ్య, వేణు, స్వప్న పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బోనాలు



బోనాలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు

రాజాపేట : మండలంలోని కుర్రారం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో భాగంగా శనివారం గ్రామదేవతలకు మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి వడిబియ్యాలు సమర్పించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. నేడు సామూహిక వనభోజనాలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

కరపత్రాలు విడుదల



కరపత్రాలు విడుదల చేస్తున్న సభ్యులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని వెంకటేశ్వరకాలనీలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు వచ్చే నెల 4నుంచి 7వతేదీ వరకు నిర్వహించే ఉత్సవాల కరపత్రాలను శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సోలిపురం చంద్రారెడ్డి, కాలనీ చైర్మన్ గనగాని నర్సింహ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వామి వారి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ మెంబర్లు పైళ్ల సోమిరెడ్డి, గుండా మల్లేష్, మెట్టు మంగేష్, ముప్పా వెంకట్‌రెడ్డి, గుండగోని రామచంద్రుగౌడ్, వెంకటేశ్వరరావు, విద్యాసాగర్, తిరుమల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రమేష్, రామనర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పురోహితులు విష్ణుస్వామి పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం అందజేత..

స్థానిక శ్రీ వెంకటేశ్వర కాలనీకి చెందిన పులుసాని వెంకట్‌రెడ్డి–నీరజ దంపతులు ఆలయానికి రూ.1,35,999ల విరాళంగా చెక్కును ఆలయ ట్రస్ట్‌కు అందజేశారు.

నిరుపయోగంగా సబ్ మార్కెట్ యార్డు

- మార్కెట్‌లో కానరాని మౌలిక వసతులు
- 15ఏళ్లుగా పట్టించుకోని అధికారులు
- అందుబాటులోకి తీసుకురావాలని రైతుల వేడుకోలు



గుండాలలో నిరుపయోగంగా ఉన్న సబ్ మార్కెట్ యార్డు

గుండాల : రైతుల సౌకర్యార్థం మండల కేంద్రంలో లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన సబ్ మార్కెట్ యార్డు 15సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉంది. మండల కేంద్రంలో మార్కెట్ లేక రైతులు నానా అవస్థలు పడుతుంటే సబ్ మార్కెట్ యార్డుకు కేటాయించిన స్థలంలో పిచ్చిమొక్కలు మొలిచి కంపచెట్లతో నిండి ఉపయోగం లేకుండా పోయింది. 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మండల కేంద్రంలో సుమారుగా 5ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించి సబ్ మార్కెట్ యార్డు ఏర్పాటు చేసి అందులో రెండు గోదాములను సైతం నిర్మించారు. అదేవిధంగా మార్కెట్‌యార్డుకు ప్రహరితో పాటు ఆర్చీ నిర్మించారు, కాని సీసీ వేయకపోవడంతో అందులో పిచ్చిమొక్కలు పెరిగి ధాన్యం ఆరబోసుకునేందుకు వీలులేకపోవడంతో అది నిరుపయోగంగా మారింది. అధికారుల అలసత్వంతో, పాలకుల నిర్లక్ష్యంతో గత పదిహేను సంవత్సరాలుగా సబ్ మార్కెట్ యార్డు నిరూపయోగంగా ఉంది. ప్రతి సంవత్సరం పాలకులు సబ్ మార్కెట్ యార్డుకు సీసీ నిర్మాణం చేపట్టి రైతులకు అందుబాటులోకి తెస్తామని చెబుతున్నారే తప్ప ఆచరణలో చూపడం లేదని పలువురు రైతులు వాపోతున్నారు.

మార్కెట్ లేకపోవడంతో రైతుల అవస్థలు..

గుండాలలో మార్కెట్ లేకపోవడంతో సబ్ మార్కెట్ యార్డ్‌కు దగ్గరలో గల బండపై ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో అకాల వర్షాలు పడినప్పుడు రైతులు కేంద్రాలకు తీసుకొని వచ్చిన ధాన్యం కొట్టుకపోయి బండ పక్కనే ఉన్న రామసముద్రం చెరువులోకి చేరుతుందని రైతులు వాపోతున్నారు. గుండాల చుట్టు పక్కల గ్రామాలైన రామారం, నూనెగూడెం, మాసాన్‌పల్లి, పాచిల్ల గ్రామాల శివారు రైతులు తాము పండించిన పంటను గుండాల కేంద్రానికి తీసుకవస్తున్నారు. బండపై స్థలం లేక పోవడంతో రైతులు ధాన్యాన్ని బండ అంచున పోస్తుండటంతో అకాల వర్షాలకు నష్టపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో సబ్ మార్కెట్‌యార్డులో సీసీ నిర్మాణం చేపట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. ఇటీవల వీచిన భారీ ఈదురుగాలులకు సబ్ మార్కెట్ యార్డులో గల గోదాముల పైకప్పు రేకులు లేచిపోవడంతో గోదాములో ఉన్న ధాన్యం తడిసి ముద్దయ్యింది. తక్షణమే గోదాములకు మరమ్మతులు చేపట్టి నిల్వ చేసిన ధాన్యాన్ని తడవకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉందని రైతులు, మిల్లర్లు అభిప్రాయపడుతున్నారు.

సబ్ మార్కెట్ యార్డులో ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



మండల కేంద్రంలో పదిహేను సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ మార్కెట్‌యార్డులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి. ఇటీవల ఈదురుగాలులకు రేకులు లేచిపోయిన గోదాములకు తక్షణమే మరమ్మతులు చేపట్టి నిల్వ ఉంచిన ధాన్యాన్ని తడవకుండా చూడాలి. అదేవిధంగా మార్కెట్ యార్డ్‌లో సీసీ నిర్మాణం చేపట్టాలి. ప్రతి గ్రామంలో గోదాములు నిర్మించి రైతుల పంటలను కొనుగోలు చేపట్టాలి.

– ఈరసరపు యాదగిరిగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి



క్రికెట్ ఆడుతున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

ఆలేరురూరల్ : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని జెడ్పీ పాఠశాలలో మహేంద్రన్న యువసేన ఆలేరు కప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి టెన్నిస్‌బాల్, క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందడంతో పాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందన్నారు. పోటీల్లో దాదాపు 20 జట్ల వరకు క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్నాయని మహేంద్రన్న యువసేన అధ్యక్షుడు జూకంటి వెంకటేష్, పూల శ్రవణ్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం, మల్లేషం, దాసి సంతోష్, చింతకింది మురళి, వెంకటేష్, బాలస్వామి, రాములు, నర్సింహులు, సంపత్, సిద్దులు పాల్గొన్నారు.

రమాబాయి అంబేడ్కర్ త్యాగం మరువలేనిది



రమాబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బాలరాజు తదితరులు

భువనగిరిటౌన్ : రమాబాయి అంబేడ్కర్ త్యాగం మరువలేనిదని గొర్రెల, మేకల కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ అన్నారు. శనివారం రమాబాయి అంబేడ్కర్ 88వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన రమాబాయి వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంబేడ్కర్ విదేశాల్లో చదువుతున్న రోజుల్లో రమాబాయి కూలి పనులు చేస్తూ తన పిల్లలను పోషించుకుంటూ అంబేడ్కర్ చదువులకు ఖర్చులు పంపించేదని తెలిపారు. కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సురుపంగ శివలింగం, ఇటుకల దేవేందర్ ఉన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు, పట్టణాలు ఎంతో అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 7వ వార్డులోని మాధవనగర్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే నిర్మాణంలో ఉన్న అండర్ డ్రెయినేజీ పనులను పరిశీలించారు. అనంతరం వీధుల్లో తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో వందశాతం సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించి ఆదర్శంగా తీర్చిదిద్దటానికి కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు గుండు మధు, పెద్దల చక్రపాణి, సామల మల్లారెడ్డి, కుమార్, నాయకులు శ్రీహరి, రమేశ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ చెక్కు అందజేత

వలిగొండ : మండలంలోని ఏదుళ్లగూడెం గ్రామానికి చెందిన నోముల బుచ్చిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందడంతో అతడికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.2లక్షల 50వేల ఎల్ఓసీ చెక్కును ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో తుమ్మల వెంకట్‌రెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, జాన్‌రెడ్డి, మాదశంకర్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సమస్యలు చదువుకు అడ్డుకారాదు



బహుమతులు సాధించిన విద్యార్థులతో పల్లె రవికుమార్ తదితరులు

చౌటుప్పల్ : విద్యార్థుల చదువుకు వారికి ఉన్న ఆర్థిక సమస్యలు అడ్డుకారాదని రాష్ట్ర గీత కార్మిక సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో పద్మశ్రీ నందమూరి తారకరామారావు శత జయంతిని పురస్కరించుకొని పాలకూర్ల శివయ్య స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభా పాటవ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పోటీల్లో విజేతలకు బహుమతులతో పాటు నగదు పురస్కారాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థులు మార్కుల కోసం కాకుండా మార్పు కోసం చదవాలని అన్నారు. ఫౌండేషన్ చైర్మన్ పాలకూర్ల మురళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైద్యురాలు శ్వేత ప్రియాంక, ప్రముఖులు వెంకటనర్సయ్య, బడుగు శ్రీరాములు, కొంతం భాస్కర్‌రెడ్డి, జెల్లా శ్రీహరి, జంగయ్య, రాఘవరెడ్డి, హన్మభాయ్, గంగాధర్, పర్వతాలు, భీమయ్య, రామాచారి పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి



తీర్మానాలు చదువుతున్న లైబ్రేరియన్ మధుసూదన్‌రెడ్డి

భువనగిరిటౌన్ : జిల్లా పరిధిలో ఉన్న గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్ తెలిపారు. శనివారం స్థానిక జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో 2023–24 సంవత్సరంలో వివిధ పద్దుల కింద కేటాయించిన బడ్జెట్‌ను ఖర్చు చేయుటకు ఆమోదం తెల్పారు. అనంతరం చైర్మన్ మాట్లాడారు. జిల్లాలో 10పబ్లిక్ రీడింగ్ కేంద్రాలు ఏర్పాటు, జిల్లా పరిధిలోని గుండాల గంథాలయానికి నూతన భవనం నిర్మాణం, ఆలేరు, రామన్నపేట శాఖ గ్రంథాలయ భవనం మరమ్మతులకు తీర్మానం చేసినట్లు తెలిపారు. ఆదేవిధంగా జిల్లా గ్రంథాలయంలో డిజిటలైజేషన్ చేయడం కోసం ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.సుధీర్, లైబ్రేరియన్ టి.మధుసూదన్‌రెడ్డి, సీ.రుకోధర్, ఉద్యోగులు, వయోజన విద్య జిల్లా ఉపసంచాలకులు మమత, విద్యాశాఖ, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.


గుట్ట పాలిటెక్నిక్ కాలేజీకి ఎన్‌బీఏ గుర్తింపు



యాదగిరిపల్లిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు నేషనల్ బోర్డు ఆఫ్ అక్రెడిటేషన్ (ఎన్‌బీఏ) గుర్తింపు లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ షఫియాజ్ అక్బర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో వసతులు, ఉత్తమ బోధనకు గాను గుర్తింపు లభించినట్లు పేర్కొన్నారు. ఎన్‌బీఏ బృందం ఏప్రిల్‌లో కళాశాలను సందర్శించింది. వసతులు, ల్యాబ్, విద్యా ప్రమాణాలు, బోధనా సిబ్బంది పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసింది. మెకానికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ కోర్సులకు ఎన్‌బీఏ గుర్తింపు ఇచ్చింది. ఈ గుర్తింపు 2023 – 21 విద్యా సంవత్సరం నుంచి 2026 వరకు అమల్లో ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. సిబ్బందిపై మరింత బాధ్యత పెరుగుతుందన్నారు. విద్యార్థులు తమ కళాశాలలో ప్రవేశాలు పొంది మెరుగైన విద్యభ్యసించాలని కోరారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేత



ఓఆర్ఎస్ అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని మల్లాపురంలో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలకు ఎంపీపీ చీర శ్రీశైలం, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ శనివారం ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అంతకుముందు గ్రామంలో రూ.3లక్షల నిధులతో నిర్మించనున్న అండర్ డ్రెయినేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కారం ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ కర్రె వెంకటయ్య, ఎంపీటీసీ కర్రె విజయ వీరయ్య, కార్యదర్శి ఉపేష్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రం అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరించాలని సర్పంచ్ జన్నాయికోడె నగేష్ అన్నారు. ఇటీవల మండల కేంద్రంలో నిర్వహించిన బొడ్రాయి నాభిశిల ప్రతిష్ఠాపన మహోత్సవానికి సహకరించినందుకు ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిని కలిసి సన్మానించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండెగాని కిరణ్ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

బొమ్మలరామారం : మండలంలోని హాజీపూర్ గ్రామంలోని సమస్యలు పరిష్కరించాలని ఎంపీటీసీ రాజేందర్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం దోర్‌లకు వినతి పత్రం అంటించినట్లు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

బీబీనగర్ : మండలంలోని అన్నంపట్ల గ్రామానికి చెందిన మట్ట అమరమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.28వేల చెక్కును శనివారం రైతు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి లబ్ధిదారులకి అందజేశారు. అలాగే ముగ్దుంపల్లిలోని గ్రామపంచాయతీ సిబ్బంది రావుల లక్ష్మమ్మ మృతి చెందడంతో ఆయన రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం, అంజనేయులు, బాల్‌రెడ్డి, ధర్మారెడ్డి, లక్ష్మీనారాయణ, పాండు, నరేష్, అమరేందర్, శ్రీను పాల్గొన్నారు.

శ్రీకంఠమహేశ్వరస్వామి, దుర్గామాత ఉత్సవాలు



మంచినీటి క్యాన్‌లను అందజేస్తున్న అయిలయ్య

ఆత్మకూరు(ఎం) : మండలంలోని మోదుబావిగూడెంలో శ్రీకంఠమహేశ్వర స్వామి, దుర్గామాత ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య శ్రీకంఠమహేశ్వర స్వామి, దుర్గామాత విగ్రహాలను దర్శించుకుని శ్రీకంఠమహేశ్వర స్వామి మాలాధారులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్తులకు మంచినీటి క్యాన్‌లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, సర్పంచ్ బబ్బూరి మాధవి, ఎంపీటీసీ మిర్యాల వెంకటేశ్వర్లు, ఆత్మకూరు(ఎం) సర్పంచ్ జన్నాయికోడె నగేష్, నాయకులు మల్లేశంగౌడ్, ఉప్పలయ్య, శ్రీహరి, బందయ్య, రాములు పాల్గొన్నారు.

హరీశ్‌రావుకు వినతి

రాజాపేట : మండలంలోని రఘునాథపురం చేనేత, పవర్‌లూమ్ కార్మికుల సమస్యలపై శనివారం మంత్రి హరీశ్‌రావుకు సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రఘునాథపురంలో కార్మికులు తయారుచేసిన వస్త్రంతో హరీశ్‌రావును సన్మానించారు. వస్త్ర తయారీపై ఆధారపడిన ప్రతీ కార్మికుడికి వయస్సుతో నిమిత్తంలేకుండా బీమా అందజేయాలని, బీసీలకు అందించే రూ.లక్షను చేనేత, పవర్‌లూమ్ కుటీర పరిశ్రమ కార్మికులకు అందివ్వాలని, కార్మికులకు హౌజ్ కమ్ వర్క్‌షెడ్డు కింద రూ.10లక్షల రుణాన్ని అందజేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. వారిలో సంఘం అధ్యక్షుడు బోగ వెంకటయ్య, సభ్యుడు ఆడెపు సత్యనారాయణ, సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్, చిన్న గౌరాయాపల్లి ఉపసర్పంచ్ గంజి పాండురంగం, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు



ఆలేరురూరల్ : తనిఖీలు నిర్వహిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

బొమ్మలరామారం : విత్తన దుకాణాల యజమానులు రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి పద్మ అన్నారు. శనివారం మండలంలోని మర్యాల గ్రామంలో గల ఓ ఎరువుల దుకాణంలో ఆమె తనిఖీలు నిర్వహించి మాట్లాడారు.

ఆలేరురూరల్ : పట్టణంలోని పలు విత్తన, ఎరువుల దుకాణాల్లో వ్యవసాయ శాఖ అధికారులు శనివారం తనిఖీ నిర్వహించారు. వానాకాలం సీజన్‌లో రైతులకు విక్రయించడానికి తీసుకవచ్చిన విత్తనాలు, ఎరువులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని షాపుల నిర్వాహకులకు సూచించారు. ప్యాకింగ్ తీసిన విత్తనాలు, గడువు ముగిసిన విత్తనాలను విక్రయించవద్దన్నారు. నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణాల ఎదుట స్టాక్, ధరల వివరాలను తెలిపే బోర్డులను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. తనిఖీల్లో జిల్లా ఏడీఏ పద్మావతి, భువనగిరి ఎంఏఓ పావని, ఆలేరు ఎంఏఓ పద్మజ, ఎస్ఐ వెంకటశ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని గ్రోమోర్, నరేష్ అగ్రిమోల్ ఎరువులు, విత్తన దుకాణాల్లో శనివారం టాస్క్‌ఫోర్స్ టీం తనిఖీలు నిర్వహించింది. స్టాక్ రిజిస్టర్లను పరిశీలించింది. రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని డీలర్లకు సూచించారు. రైతులు లైసెన్స్ కలిగిన దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. తనిఖీల్లో ఏడీఓ పద్మావతి, గుండాల, ఆత్మకూరు (ఎం), భువనగిరి ఏఓలు లావణ్య, శిల్ప, పావని, ఎస్ఐ దొమ్మేటి నాగరాజు ఉన్నారు.

వైభవంగా శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం



కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామంలో శనివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీహరి సత్సంగ్ సదన్ వాసులు హనుమాన్ దీక్ష స్వామి, ఆలయ పూజారి శ్రీకృష్ణమాచార్యులు వేదమంత్రోచ్ఛరణలో సంప్రదాయ బద్ధంగా కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు మహిళలు వడిబియ్యాలు సమర్పించుకున్నారు. అనంతరం దాతలు భోగ మురళి మాధురి దంపతులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం స్వామి అమ్మవార్లను దివ్య విమాన రథంపై ప్రధాన వీధుల్లో ఊరేగింపుగా కోలాట భజనలతో రథోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చింతకింది రామదాసు, వైస్‌చైర్మన్ రాచకొండ స్వామి, సర్పంచ్ శ్రవణ్, ఎంపీటీసీ బుడిగె రేణుక పెంటయ్యగౌడ్, ఉపసర్పంచ్ ప్రవీణ్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని మాసాయిపేట గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2004–05 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 18 సంవత్సరాల తర్వాత కలుసుకుని, ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూల నాగయ్య, గోదావరి మల్లేశం, దామోదర్, విద్యాసాగర్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి : విద్యుత్ తీగలకు తగిలే చెట్ల కొమ్మలను తొలగించే పనుల్లో భాగంగా నేడు పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ పట్టణ ఏఈ సగ్గు హరినాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

వలిగొండ : మండలంలోని లోతుకుంటలో గల మోడల్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఈనెల 30వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని కళాశాల ప్రిన్సిపాల్ రాము శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

సీసీరోడ్లకు ఇరువైపులా మట్టి పోయించాలి

వలిగొండ : గ్రామాల్లో నిర్మించిన సీసీరోడ్లకు ఇరువైపులా మట్టి పోయించాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు. శనివారం మండలంలోని వర్కట్‌పల్లిలో ఇటీవల నిర్మించిన సీసీరోడ్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట మెట్టు రవీందర్‌రెడ్డి, మారయ్య ఉన్నారు.

రైతు బంధుకు దరఖాస్తు చేసుకోవాలి

బొమ్మలరామారం : మండలంలో నూతనంగా పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన వారు, గతంలో రైతుబంధు కోసం దరఖాస్తు చేసుకోని రైతులు వానాకాలం రైతు బంధు కోసం దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పద్మ శనివారం ఒక ప్రకటనలో కోరారు.

సంస్థాన్ నారాయణపురం : మండలంలో కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులు, గతంలో రైతు బంధు రాని వారు రైతు బంధు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏఓ ఉమారాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం జీరాక్స్‌తో పాటు, దరాఖాస్తు ఫారాన్ని ఆయా గ్రామాల్లోని రైతు వేదికలో ఏఈఓలకు ఇవ్వాలని పేర్కొన్నారు.

గ్రామపంచాయతీ రికార్డుల తనిఖీ

తుర్కపల్లి : మండలంలోని దత్తాయపల్లి గ్రామపంచాయతీలో నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేశ్ గౌడ్ కలెక్టర్ పమేలా సత్పతికి ఫిర్యాదు చేయడంతో శనివారం ఎంపీఓ వెంకటేశ్వర్లు గ్రామపంచాయతీని సందర్శించి రికార్డులను పరిశీలించారు. సంబంధిత రికార్డులను స్వాధీనం చేసుకొని సర్పంచ్ వెన్నకూచి రాంమోహన్‌శర్మకు విచారణపై నోటీసులు అందజేశారు. అనంతరం మండలంలోని దత్తాయపల్లిలో యాదాద్రి హిల్స్ వెంచర్ యాజమాన్యం భూమి కబ్జా చేశారనే ఫిర్యాదులో కలెక్టర్ ఆదేశాల మేరకు వెంచర్ భూమిని పరిశీలించారు. ఆయన వెంట కార్యదర్శి నర్సింహులు, మాజీ సర్పంచ్ వీసం రాజయ్య, కారోబార్ స్వామిగౌడ్, జెమ్మయ్య, బాల్‌శెట్టి, రాజు, శ్రీనివాస్, బాలమల్లు పాల్గొన్నారు.

ధరలు తగ్గించేలా చూడాలని మంత్రికి వినతి

సంస్థాన్ నారాయణపురం : పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే పెట్రోల్ బంక్‌లకు వచ్చే ఇంధన ధరలు తగ్గించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ పీఏసీఎస్ చైర్మన్ జక్కడి జంగారెడ్డి మంత్రి నిరంజన్‌రెడ్డికి శనివారం హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు.

విద్యార్థులకు ఘన సన్మానం

వలిగొండ : మండలంలోని వివిధ పాఠశాలల్లో పదోతరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మండల కేంద్రంలోని గాయత్రి పాఠశాలలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, ఎంఈఓ శ్రీధర్, ప్రభాకర్, గిరిధర్ ఉన్నారు.

డ్రెయినేజీలు శుభ్రం చేయాలి

చౌటుప్పల్ : మున్సిపాలిటీలో వర్షాకాలంలోపుగా కాలనీల్లోని అన్ని డ్రెయినేజీలను శుభ్రం చేయాలని 18వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజభాస్కర్ తెలిపారు. వార్డు పరిధిలో కొనసాగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను శనివారం ఆమె పర్యవేక్షించి మాట్లాడారు. డ్రెయినేజీ శుభ్రం చేయడంతో వర్షపు నీరు సజావుగా దిగువకు వెళ్తుందన్నారు. ఆమె వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ హనుమాన్‌ప్రసాద్, స్థానికులు కాసోజు మధు, శంకర్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

బస్‌సర్వీస్‌లు నడిపించాలని వినతి

సంస్థాన్ నారాయణపురం : హైదరాబాద్‌లోని హయత్‌నగర్ డిపో–1, 2ల నుంచి మండల కేంద్రానికి బస్సు సర్వీసులు నడిపించాలని సహస్ర వేదిక సమితి ఆధ్వర్యంలో శనివారం డిపో మేనేజర్‌లు రఘు, శ్రీనివాస్‌రావులకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సమితి వ్యవస్థాపకుడు అరుణ్‌సాగర్, శ్రీనాథ్‌చారి, ప్రదీప్, శివానంద్, వరుణ్, ప్రవీణ్, కృష్ణ, అజయ్ ఉన్నారు.

నెహ్రూకు ఘన నివాళి

రామన్నపేట : మండల కేంద్రంలో మాజీ ప్రధాన మంత్రి దివంగత జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతిని శనివారం కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సాల్వేరు అశోక్, ఎండీ జమీరొద్దిన్, మహ్మద్‌జానీ, కర్ణాకర్, మల్లేష్, రిజ్వాన్, వెంకట్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, బీరప్ప, సైదులు, నరసింహ, సత్తయ్య పాల్గొన్నారు.

ఆక్రమణ భూమిలో మున్సిపల్ బోర్డు ఏర్పాటు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలో గల శ్రీమిత్ర సాయిసాధ వెంచర్‌లో మున్సిపాలిటీకి కేటాయించిన 10శాతం భూమిలో శనివారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి బోర్డు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరైనా భూ ఆక్రమణ చేసినా, బోర్డు తొలగించినా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.